గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలి

నర్సాపూర్‌లో ఆటలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

నర్సాపూర్, డిసెంబర్10 : గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి వెల్లడించారు. మంగళవారం నర్సాపూర్ పట్టణ సమీపంలోని గిరిజన గురుకుల పాఠశాల ఆవరణంలో సీఎం కప్-2024 మండల స్థాయి క్రీడలు ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుంచి జిల్లా స్థాయికి జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి క్రీడల్లో ప్రోత్సహించేందుకు ముఖ్య ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ క్రీడలను ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ ఈ క్రీడల్లో పాల్గొని ప్రతిభను కనబర్చాలని అన్నారు. క్రీడల కోటాలో 3 శాతం రిజర్వేషన్ ఉంటుందని, ఉద్యోగాలు పొందడానికి ఎంతగానో దోహదపడుతుందని గుర్తుచేశారు. మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, వైస్ చైర్మన్ నయూమొద్దీన్, ఆర్డీవో మహిపాల్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో మధులత, మున్సిపల్ కమిషనర్ రామకృష్ణరావు, నాయకులు శేఖర్, షేక్ హుస్సేన్, జగదీశ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు అండ

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

శివ్వంపేట, డిసెంబర్ 10 : సీఎంఆర్ఎఫ్ నిధులు నిరుపేదలకు అండగా నిలుస్తున్నాయని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గుండ్లపల్లికి చెందిన ఎం.శంకర్‌కు రూ. 45వేలు, టి.సత్యనారాయణకు రూ. 21వేల చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేశారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమణాగౌడ్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, ఆత్మకమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆకుల ఇందిరాశ్రీనివాస్, నాయకులు చింతస్వామి, మాజీ సర్పంచ్ రంగీల ఆంజనేయులు, మాలోత్ మదన్, తదితరులు ఉన్నారు.

భక్తిభావాన్ని పెంపొందించుకోవాలి

చిన్నశంకరంపేట, డిసెంబర్ 10 : ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని పెంపొందించుకోవాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి సూచించారు. మంగళవాం మండల పరిధిలోని చందంపేటలో శ్రీపెద్దమ్మతల్లి ఆలయ వార్షికోత్సవాలు నిర్వహించగా, హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మాజీ సర్పంచ్‌లు శ్రీలత స్వామిరాజ్, శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శివకుమార్, స్వామి, యాదగిరి, కమిటీ సభ్యులు ఉన్నారు.

11 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

శివ్వంపేట, డిసెంబర్ 10 : అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్నామని ఎస్సై మధుకర్‌రెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 9న రాత్రి ఉసిరికపల్లి గ్రామశివారులో వాహనాల తనిఖీలో భాగంగా ఒక వాహనంలో పీడీఎస్ బియ్యం ఉండడంతో స్టేషన్‌కు తరలించామన్నారు. విషయాన్ని సివిల్‌సప్లై అధికారులకు తెలుపగా, పంచనామా నిర్వహించడంతో 11 క్వింటాళ్ల రేషన్ బియ్యంగా గుర్తించారన్నారు. భువనగిరికి చెందిన ధరావత్ లింగం చుట్టుపక్కల గ్రామాల్లో తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరలకు అమ్ముకొని లాభం ఘడిస్తూ వ్యాపారం చేస్తున్నాడని, అతడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

పోలీస్‌స్టేషన్‌లో ఒక్కటైన ప్రేమ జంట

ఎస్సై సమక్షంలో వివాహం చేసుకుంటున్న ప్రేమికులు

అల్లాదుర్గం, డిసెంబర్ 10 : మూడేండ్లుగా ప్రేమించుకుంటున్న ప్రేమికులకు అమ్మాయి కుటుంబీకులు వారి పెండ్లి అంగీకరించకపోవడంతో మంగళవారం అల్లాదుర్గం పోలీసులను ఆశ్రయించి ఎస్సై ప్రవీణ్ రెడ్డి సమక్షంలో వివాహం చేసుకున్నారు. అల్లాదుర్గం పట్టణానికి చెందిన ఎనుగండ్ల నరేశ్ అదే గ్రామానికి చెందిన లావణ్య మూడేండ్లుగా ప్రేమించుకుంటున్నారు. అమ్మాయి తల్లిదండ్రులు ఈ వివాహానికి అంగీకరించపోవడంతో అబ్బాయి తల్లిందండ్రులతో కలిసి ఈ ప్రేమికులు పోలీసులను ఆశ్రయించారు. దీంతో ఎస్సై ప్రేమికులకు కౌన్సెలింగ్ ఇవ్వగా తాము పెండ్లి చేసుకుంటామని చెప్పడంతో అబ్బాయి తల్లిదండ్రులు, ఎస్సై సమక్షంలో పూల దండలు మార్చుకొని వివాహం చేసుకున్నారు.

సంరక్షణ విస్మరిస్తే చర్యలు

సంగమేశ్వర్‌రెడ్డికి పట్టామార్పు చేసి పట్టాపత్రాన్ని అందజేస్తున్న తహసీల్దార్

రేగోడ్, డిసెంబర్ 10 : తల్లిదండ్రులను పట్టించుకోక పోతే వారసుల పేర్లపై ఉన్న ఆస్తి తిరిగి తల్లిదండ్రులకే పట్టాచేస్తామని తహసీల్దార్ నరేశ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. రేగోడ్ గ్రామానికి చెందిన ఎన్కతల సంగమేశ్వర్‌రెడ్డి కుమారుడు యోగక్షేమాలు చూడడానికి నెలకు రూ. 5 వేలు ఇవ్వాలని కోరగా, కుమారుడు ఒప్పుకోలేదు.అందుకు సంగమేశ్వర్‌రెడ్డి సీనియర్ సిటిజన్ యాక్ట్ 2007 యోగక్షేమాలు చూడనందున, కలెక్టర్ ఆదేశాలమేరకు సర్వేనం 240/ఆ విస్తీర్ణం 1.03 ఎకరాల భూమిని తన కుమారుడు మహిపాల్ రెడ్డి పేరు నుంచి ఎన్కతల సంగమేశ్వర్‌రెడ్డి పేరు పైన పట్టామార్పునకు దరఖాస్తుదారుడు అర్జీ పెట్టుకున్నందున కలెక్టర్ ఉత్తర్వుల మేరకు ఈ నెల 10న పట్టా మార్పు చేసి పట్టాపాసుబుక్ పత్రాన్ని అందజేశామని తహసీల్దార్ తెలిపారు. వృద్ధాప్యం లో ఉన్న తల్లిదండ్రుల యోగక్షేమాలు చూసుకోకపోతే మెయింటనెన్స్ అండ్ సీనియర్ సిటీజన్ వెల్ఫేర్ యాక్ట్ 2007 ప్రకారం మెదక్ ఆర్డీవోకు సీనియర్ సిటిజన్లు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

ఉచిత వైద్యశిబిరం విజయవంతం

చేగుంట, డిసెంబర్10 : ఉమ్మడి చేగుంట మండలం నడిమి తండా గ్రామ పంచాయతీ పరిధిలోని పెద్దగూడం తండాలో సీఎంఆర్ దవాఖాన కండ్ల కోయ్య వారి సహకారంతో ఉచిత వైద్యశిబిరాన్ని మంగళవారం జీఎంఆర్ సంస్థ మేనేజర్ ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు. ఈ వైద్యశిబిరంలో 150 మంది రోగులకు వైద్యులు పరీక్షలు చేసి, అవసరం ఉన్నవారికి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జీఎంఆర్,హెచ్‌టీఎంఎస్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, వరలక్ష్మీ ఫౌండేషన్ కో-ఆర్డినేటర్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, రక్షా ఎఎస్‌వో చరణ్ కుమార్, సూపర్‌వైజర్ నిలేష్ కుమార్, సీఎంఆర్ దవాఖాన కో-ర్డినేటర్ రాజ్‌నారాయణ, వైద్యులు సాయిశ్రీ, ప్రవీణ్, వలంటర్ పోచాలు పలు తండాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు.

సత్వర వైద్యసేవలు అందించాలి

పాపన్నపేట పీహెచ్‌సీని ఆకస్మిక తనిఖీ చేస్తున్న డీఎంహెచ్‌వో శ్రీరామ్

పాపన్నపేట, డిసెంబర్ 10 : అనారోగ్యపీడితులకు వైద్యసిబ్బంది సత్వర సేవలు అందించాలని డీఎంహెచ్‌వో శ్రీరామ్ సూచించారు. మంగళవారం ఆయన పాపన్నపేట పీహెచ్‌సీని ఆకస్మిక తనిఖీ చేశారు. సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. ఆయన వెంట డాక్టర్ నవీన్ , డాక్టర్ అహ్మద్, నవీన్, హరిప్రసాద్ సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

కొల్చారం : చిన్న ఘనపురంలో తెలంగాణ తల్లికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చిన్నశంకరంపేట : భాగీర్థిపల్లిలో తెలంగాణ తల్లివిగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నిరసనలు.. క్షీరాభిషేకాలు

తెలంగాణ తల్లి రూపాన్ని మార్చడంపై నిరసనలు వెల్లువెత్తాయి. మెదక్ జిల్లా వ్యాప్తంగా మంగళ వారం తెలంగాణ తల్లి విగ్రహాలకు బీఆర్ఎస్ నాయకులు క్షీరాభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణతల్లిని అవమానపర్చేందుకే కాంగ్రెస్ నీచరాజకీయాలు చేస్తున్నదని మండిపడ్డారు.

-మెదక్ జిల్లా నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ,డిసెంబర్10



రామాయంపేట : తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేసి నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తూప్రాన్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వెల్దుర్తి : శెట్‌పల్లిలో తెలంగాణతల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మనోహరాబాద్ మండలం పర్కిబండలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మనోహరాబాద్ : జీడిపల్లిలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

దివ్యాంగులు అధైర్యపడొద్దు

కలెక్టర్ రాహుల్‌రాజ్

దివ్యాంగులతో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

మెదక్, డిసెంబర్ 10 (నమస్తే తెలంగాణ) : దివ్యాంగులకు వారి వైకల్యాలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక వైద్యనిపుణులతో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేస్తామని, ఫిజియోథెరఫీ చికిత్సల ద్వారా పకడ్బందీగా చర్యలు చేపడుతామని కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గతంలో ఇచ్చిన ప్రకటన ఆధారంగా జరిగిన దివ్యాంగులు, ప్రత్యేక ప్రజావాణిలో కలెక్టర్ రాహుల్ రాజ్ అదనపు కలెక్టర్ నగేశ్, డీడబ్ల్యూవో హైమావతి, డీఆర్డీవో శ్రీనివాసరావు, మెప్మా పీడీ ఇందిర, ఆర్టీసీ డీఎం సురేఖ, ఎల్‌డీఎం నరసింహమూర్తితో కలిసి కలెక్టర్ స్వయంగా వారి దగ్గరికి వెళ్లి దివ్యాంగుల సమస్యలను వింటూ డీఆర్డీఏ పీడీ నోట్ చేసుకుంటూ వినతులు స్వీకరించారు. దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో కేటాయించిన సీట్లను వారిని కూర్చునే విధంగా చూడాలని, ఆర్టీసీ బస్టాండ్లలో ప్రత్యేకంగా దివ్యాంగులు కూర్చోవడానికి సీటింగ్ ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరు చేస్తానని దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ డీఎం సురేఖను ఆదేశించారు. దివ్యాంగుల ఆరోగ్య పరిస్థితిపై స్పందించి దానికి అనుగుణంగా ప్రత్యేక వైద్య నిపుణులతో హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కలెక్టరేట్ ఏవో యూనస్, డీఆర్డీఏ, సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య కళాశాలను పరిశీలించిన కలెక్టర్

మెదక్ జిల్లా కేంద్రంలోని పిల్లికోటాల్‌లో వైద్య మెడికల్ కాలేజీ క్యాంటీన్, హాస్టల్‌ను కలెక్టర్ రాహుల్‌రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ప్రత్యక్ష తరగతులు ఈ నెల 16 తేదీ నుంచి ప్రారంభం కానున్నట్లు తెలిపారు. కళాశాల సూపరింటెండెంట్ రవీందర్ అధికారులు పాల్గొన్నారు.

11వ ప్రపంచ వ్యవసాయ గణనపై శిక్షణ

మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఐడీవోసీ హాల్లో మండల వ్యవసాయ అధికారులకు, విస్తరణాధికారులకు, మండల ప్లానింగ్ స్టాటిస్టికల్ ఆఫీసర్స్‌కి 11వ ప్రపంచ వ్యవసాయ గణనపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. టెక్నికల్ ఏడీ వినయ్ కుమార్, ఏవో టెక్నికల్ వందన, ఎంపీఎస్‌వో సురేశ్ పాల్గొన్నారు.

అభ్యంతరాలు ఉంటే తెలపాలి

మెదక్, డిసెంబర్ 10 (నమస్తే తెలంగాణ) : గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా రూపొందించిన ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 12వ తేదీలోపు సంబంధిత ఎంపీడీవో కార్యాలయంలో తెలియజేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ రాజకీయ పార్టీల నాయకులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ నగేశ్, డీపీవో యాదయ్యతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను రూపొందించామన్నారు. ఇప్పటికే ఈ నెల 7న జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామ పంచాయతీల్లో ముసాయిదా జాబితాను ప్రదర్శించామని తెలిపారు. ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈ నెల 12వ తేదీలోపు తెలుపవచ్చని సూచించారు. డీపీ వో యాదయ్య, బీఆర్ఎస్ నుంచి పద్మాదేవేందర్ రెడ్డి, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయాలి

మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రజా సంఘాల నేతలు

మెదక్, డిసెంబర్ 10 (నమస్తే తెలంగాణ) : ఈనెల 14, 15వ తేదీల్లో జరిగే మానవ హక్కుల వేదిక ఉభయ రాష్ట్రాల మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంస్థ రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ అహ్మద్ పిలుపునిచ్చారు. మంగళవారం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ భవనంలో మహాసభల పోస్టర్‌ను ప్రజా సంఘాల నేతలు ఆవిష్కరించారు. టీపీటీఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు బి.కొండల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, సీఐటీయూ నాయకులు మల్లేశ్, జర్నలిస్ట్‌ల సంఘం నాయకుడు నాగరాజు, మన హక్కుల సంఘం కార్యకర్తలు, టీపీటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు. దేశంలో జరుగుతున్న పరిణామాలపై సుదీర్ఘంగా చర్చించే మానవ హక్కుల వేదిక మహాసభల్లో ప్రజలు పాల్గొనాలని కోరారు.

గో ఆధారిత వ్యవసాయం లాభదాయకం

నిజాంపేట, డిసెంబర్10 : గో ఆధారిత వ్యవసాయం చేయడం మేలని అఖిల భారతీయ క్రాయకరనే సదస్య భాగయ్య అన్నారు. నస్కల్‌లోని స్థానిక ఎల్లమ్మ ఆలయంలో కృషి విజ్ఞాన కేంద్రం తునికి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కార్యక్రమానికి భాగయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విచక్షణ రహితంగా రసాయన ఎరువులను వాడటం వల్ల భూసారం తగ్గి బంజరు భూములుగా మారుతున్నాయని తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు రవికుమార్, శ్రీకాంత్, గ్రామస్తులు సిద్ధిరాములు, శ్రీనివాస్‌గౌడ్,లక్ష్మాగౌడ్, లింగంగౌడ్, మహేందర్ తదితరులు ఉన్నారు.

ఏబీవీపీ మహాసభల గోడ పత్రిక ఆవిష్కరణ

రామాయంపేట, డిసెంబర్ 10 : అఖిల భారత విద్యార్థి పరిషత్ నాయకులు 43వ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. మంగళవారం రామాయంపేట పట్టణంలోని ఏబీవీపీ అధ్వర్యంలో పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈనెల 23, 24, 25 తేదీల్లో సిద్దిపేట జిల్లా కేంద్రంలో జరిగే 43వ రాష్ట్ర మహాసభలను రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి లోకం విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రశాంత్, నగర కార్యదర్శి హరి, సంయుక్త కార్యదర్శి నవీన్, మహిళా కన్వీనర్ నిఖిత తదితరులు ఉన్నారు.

మనోహరాబాద్ : మనోహరాబాద్ మండలానికి చెందిన ఆశ వర్కర్లను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు

చిలిపిచెడ్ పోలీస్ స్టేషన్‌లో ఆశవర్కర్లు

నిజాంపేట పోలీస్‌స్టేషన్‌లో ఆశలను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు

కొల్చారం పోలీస్ స్టేషన్‌లో నిరసన తెలుపుతున్న ఆశ వర్కర్లు

'ఆశల' ముందస్తు అరెస్టు

ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఆశకార్యకర్తల ఆందోళన కొనసాగుతున్నది. మంగళ వారం ఆశ వర్కర్లను ముందస్తుగా ఆయా పోలీసు స్టేషన్ పరిధిల్లో అరెస్టు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆశ వర్కర్లు విమర్శించారు.

-మెదక్ జిల్లా నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ,డిసెంబర్10

శివ్వంపేట పోలీస్‌స్టేషన్ అదుపులో ఉన్న నిజామాబాద్, కామారెడ్డి, మెట్‌పల్లి, మెదక్ ఆశవర్కర్లు

వెల్దుర్తిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట ధర్నా చేస్తున్న మండల ఆశకార్యకర్తలు

తూప్రాన్‌లో అరెస్టు చేసి వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌కు తరలించిన నిజామాబాద్, నిర్మల్ జిల్లా ఆశవర్కర్లు

నర్సాపూర్‌లో ఆశవర్కర్లను అరెస్టు చేసిన పోలీసులు

ఆర్థిక సాయం

చేగుంట, డిసెంబర్ 10 : మృతి చెందిన బాధిత కుటుంబానికి వాలీబాల్ అసోసియేషన్ ఆధ్యక్షుడు అయిత పరంజ్యోతి నగదును ఆర్థిక సహాయాన్ని అందించారు. చేగుంట మండల కేంద్రానికి చెందిన గొల్ల రామవ్వ ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని మంగళవారం పరామర్శించి మృతి రాలి భర్త సిద్దిరాములకు రూ.5వేలు అందజేశారు. పరంజ్యోతితో పాటు పుల బోయిన పెద్ద ముత్యాలు, వేణు,వెంకటేశ్, సోమరాజు, గొల్లస్వామి, సాధు తదితరులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరిస్తాం

మెదక్ అర్బన్, డిసెంబర్ 10 : ఆర్టీసీ ప్రయాణికుల సమస్యలు త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని మెదక్ ఆర్టీసీ డిపో డీఎం సురేఖ అన్నారు. మంగళవారం మెదక్ ఆర్టీసీ డిపో డీఎం ఆధ్వర్యంలో డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి తెలియజేసిన సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు.

మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలి

చిన్నశంకరంపేట, డిసెంబర్10 : మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి శశికళ సూచించారు. మంగళవారం ఆమె చిన్నశంకరంపేటలోని ఎస్సీ హాస్టల్‌ను సందర్శించారు. అనంతరం ఆమె విద్యార్థులకు స్వెటర్లను పంపిణీ చేశారు.

జిల్లా కలెక్టర్‌ను కలిసిన తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్

మెదక్, డిసెంబర్ 10 (నమస్తే తెలంగాణ) : ఈ నెల 3న తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ సంఘం మెదక్ జిల్లా నూతన కార్యవర్గ సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు విఠల్, సెక్రటరీ నాగభూషణం, ఇతర కార్యవర్గ సభ్యులతో కలిసి కలెక్టర్ రాహుల్‌రాజ్, అదనపు కలెక్టర్ నగేశ్‌ను కలిశారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులకు కలెక్టర్, అదనపు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ గెజిటెడ్ అధికారుల కార్యనిర్వాహక సభ్యులు పాల్గొన్నారు.

మూతపడిన మండల వనరుల కేంద్రం

నర్సాపూర్, డిసెంబర్10 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సమగ్ర శిక్షా ఉద్యోగులు సమ్మె బాట పట్టారు. రాష్ట్ర సంఘం ఆదేశాల మేరకు నర్సాపూర్ మండల సమగ్ర శిక్షా ఉద్యోగులు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద కొన్ని రోజులుగా నిరసన దీక్ష చేపట్టారు. ఉద్యోగులు నిరసన దీక్ష చేపట్టడంతో నర్సాపూర్ మండల వనరుల కేంద్రం (ఎంఈవో కార్యాలయం) తాళం వేసి దర్శనమిస్తున్నది. ప్రభుత్వం ఇప్పటికైనా ఉద్యోగుల డిమాండ్‌ను పరిష్కరించాలని కోరారు.

ఐబీతండాలో అగ్నిప్రమాదం

అల్లాదుర్గం, డిసెంబర్ 10 : మండంలోని ఐబీతండాలో మంగళవారం జరిగిన అగ్ని ప్రమాదంలో రూ. 2 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు తండావాసులు తెలిపారు. తండాకు చెందిన విఠిబాయి, కవిత వ్యవసాయ పనులకు వెళ్లారు. మధ్యాహ్నం ఇంటి నుంచి పొగలు, మంటలు రావడంతో చుట్టు పక్కల వారు చూసి విఠిబాయి, కవితలకు సమాచారం అందించారు. మంటలను ఆర్పేందుకు నీటిని చల్లుతూ ప్రయత్నించారు. వారు ఇంటికి చేరుకొని పరిశీలించగా, బీరువాలో దాచి పెట్టిన రూ. 1.50 లక్షల నగదు, విలువైన ఇతర ధ్రువ పత్రాలు దగ్ధమయ్యాయి. ధాన్యం విక్రయించగా వచ్చిన నగదు కాలిపోయిందని బాధితులు విలపించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499.
NT-338976-All

CHANGE OF NAME

★ I, AZIZ MOHAMMED, S/o. Mohd Maithab Sab, R/o. 1-8-97/1, Ithwarpet, Narayankhed, Sanga Reddy Dist., TS. Changed My Name as MOHAMMED AZIZ QURESHI, S/o. Mohd Maithab Sab.
NT-331959

పేరు మార్పు

★ నేను, మల్లేషం జేజ, తండ్రి: కిష్టయ్య, నివాసం: ఇం.నెం. 6-52/1, దుద్దెడ గ్రామం, కొండపాక మండలం, సిద్దిపేట జిల్లా తెలియజేయునది ఏమనగా, నా యొక్క కుమారుడి జనన ధ్రువీకరణ పత్రంలో నా పేరు జేజ మల్లేషం అని నమోదు చేయబడినది. కావున, అట్టి ధ్రువీకరణ పత్రంలో నా పేరును మల్లేషం జేజ అని మార్చుకుంటున్నాను.
NT-Tirupathi

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.